
రా.. కదలి రా!
శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయులు గారు
పార్లమెంటు సభ్యులు, నరసరావుపేట
తెలుగుదేశం, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో
గురజాల నియోజకవర్గంలో దాచేపల్లిలో నేడు నిర్వహిస్తున్న
రా.. కదలి రా... సభకు విచ్చేయుచున్న
మాజీ ముఖ్యమంత్రివర్యులు, మా ప్రియతమ నాయకులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
టిడిపి-జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు స్వాగతం-సుస్వాగతం...
నేడు గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి
సమక్షంలో తెలుగుదేశంపార్టీలోకి చేరుతున్న
నరసరావుపేట పార్లమెంటు సభ్యులు
శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయులు గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
తెలుపుతూ....
జూలకంటి బ్రహ్మానందరెడ్డి
మాచర్ల నియోజకవర్గ టిడిపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి


రా.. కదలి రా!
#VoteForCycle
శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు
మాజీ మంత్రివర్యులు
శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయులు గారు
పార్లమెంటు సభ్యులు, నరసరావుపేట
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క దశ దిశ అప్పటికి, ఎప్పటికి ఒక్క
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారే
రా.. కదలి రా!
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకుందాం
మన రాష్ట్రాన్ని సురక్షితమైన
మన చంద్రన్న చేతుల్లో పెడదాం....
గురజాల నియోజకవర్గం దాచేపల్లికి విచ్చేయుచున్న
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
మరియు తెలుగుదేశం పార్టీలో చేరుతున్న
నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు
శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయులు గారికి
ఇవే మా స్వాగత సుమాంజలులు....
మీ
సింగు అజిత్ కుమార్
చిలకలూరిపేట నియోజకవర్గం
చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
3
శనివారం 2 మార్చి 2024



చురుగ్గా సాగుతున్న హెలిపాడ్ నిర్మాణ పనులు

రా కదలిరాకు.. సర్వం సిద్ధం

- నేడు దాచేపల్లిలో బహిరంగ సభ
- సభ విజయవంతానికి నేతల కృషి
- ఎంపీ లావు, మక్కెన టీడీపీలో చేరిక
- దాచేపల్లిలో చంద్రబాబు బసకు ఏర్పాట్లు

పిడుగురాళ్ల, దాచేపల్లి, మార్చి 1: గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లిలో శనివారం జరిగే రా.. కదలిరా సభకు టీడీపీ నాయకులు సర్వం సిద్ధం చేశారు. సాయంత్రం 4 గంటలకు జరిగే బహిరంగ సభలో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్నారు. దాచేపల్లిలో నార్కెట్‌పల్లి ప్రధాన రహదారి పక్కన రా.. కదలిరా సభకు ఏర్పాట్లు చేశారు. సభను విజయవంతం చేసేందుకు నాయకులు కంకణం కట్టుకున్నారు. ఈ సభకు లక్షమందికి పైగా జనం తరలివస్తారని అంచనా వేసి ఆ స్థాయిలో ఏర్పాట్లువేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన టీడీపీ, జనసేన నేతలు సభకు హాజరు కానున్నారు. భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందుకు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. సభ ద్వారా టీడీపీ, జనసేన శ్రేణులను చంద్రబాబు ఎన్నికలకు సమాయత్తం చేయనున్నారు. రా.. కదలిరా సభ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లాలో చంద్రబాబు ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు చంద్రబాబు సమక్షంలో సభావేదికపై టీడీపీలో చేరనున్నారు. వారి అనుచరులు, పలువురు వైసీపీ నేతలు, స్థానిక సంస్థల ప్రతినిధులు కూడా టీడీపీ కండువా కప్పుకుంటారని నాయకులు తెలిపా యి. అభ్యర్థుల తొలిజాబితా ప్రకటించిన తర్వాత చంద్రబాబు జిల్లాకు వస్తుండటంతో అధినేత పర్యటనను విజయవంతం చే సేందుకు తెలుగుతమ్ముళ్లు సన్నాహాలు చేశారు. అన్ని నియోజక వర్గాల నుంచి భారీగా టీడీపీ, జనసేన శ్రేణులు, అభిమానులు తరలివచ్చేలా ఏర్పాట్లుచేశారు. సభకు వచ్చేవారికి భోజనం, తాగునీరు ఏర్పాటుచేస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేకంగా స్థలాలను ఎంపిక చేశారు. సభా ప్రాంగణానికి ఇటు పిడుగురాళ్ల, అటు పొందుగల వైపు పార్కింగ్ స్థలాలు కేటాయించారు. శుక్రవారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, యరపతినేని శ్రీనివాసరావు తదితరులు సభా ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించారు.



సభా వేదికను పరిశీలిస్తున్న యరపతినేని శ్రీనివాసరావు, గొట్టిపాటి రవికుమార్ తదితరులు

దాచేపల్లిలోనే చంద్రబాబు బస

సభ అనంతరం చంద్రబాబు దాచేపల్లిలోనే రాత్రి బస చేస్తారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లుచేశారు. తొలుత అనుకున్నవిధంగా మ ధ్యాహ్నం 2గంటలకు కాకుండా సాయంత్రం 4గం టలకు సభ ప్రారంభం కానున్నది. దీంతో సభ పూర్తయ్యేసరికి రాత్రి అవుతుంది. ఆ సమయంలో హెలికాప్టర్‌లో చంద్రబాబు వెళ్లే అవకాశం లేదు. ఈ పరిస్థితుల్లో ఆయన ప్రత్యేక బస్సులో రాత్రి బసచేసి ఆదివారం ఉదయం వెళ్లేలా కార్యక్రమం రూపొందించారు. అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం ఉదయం 10గంటలలోపు చంద్రబాబు తిరిగి హెలికాప్టర్ ద్వారా వెళ్లనున్నా రు. ఈ క్రమంలో ఎన్నికలపై ఆయన ఆదివారం ఉదయం ఉమ్మడి గుంటూరు నేతలతో చర్చించే అకాశం ఉంది.



సభా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కుర్చీలు, బారికేడ్లు

వలంటీర్లను నిలువరించండి



- హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు
- ప్రతివాదులుగా సీఎం జగన్, మంత్రి ధర్మాన

అమరావతి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రాజకీయ పార్టీల కార్యకలాపాల్లో పాల్గొనకుండా గ్రామ-వార్డు సచివాలయ వలంటీర్లను నిలువరించాలని కోరుతూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. కేంద్ర ఎన్నికల సంఘం, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆదేశించిన విధంగా.. వలంటీర్లు ఏ అభ్యర్థికీ పోలింగ్ ఏజెంట్లుగా వ్యవహరించకుండా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. వైసీపీ అభ్యర్థుల తరఫున ప్రచారం, ఓటర్ స్లిప్‌ల పంపిణీ చేయకుండా నిరోధించాలని కోరారు. ఎన్నికలు ముగిసేవరకు నవరత్నాలు, ప్రభుత్వ పథకాలు ఏవీ వలంటీర్లతో పంపిణీ చేయించకుండా ఆదేశించాలని కోరారు. కడప జిల్లా రాజంపేటకు చెందిన షేక్ అబుబాకర్ సిద్ధిఖి ఈ పిల్ దాఖలు చేశారు. గ్రామ వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చేందుకు పంచాయతీరాజ్‌శాఖ 2019 జూన్ 22న జారీ చేసిన జీవో 104, వార్డు వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చేందుకు పురపాలకశాఖ 2019 జూన్ 23న జారీ చేసిన జీవో 201, తదనంతరం జారీ చేసిన జీవోలను చట్ట విరుద్ధమైనవిగా ప్రకటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం జగన్ 2.57 లక్షల వైసీపీ కార్యకర్తలను వలంటీర్లుగా నియమించడాన్ని రాజ్యాంగ, చట్ట విరుద్ధాలుగా ప్రకటించాలని కోరారు. వైసీపీ అభ్యర్థుల గెలుపు కోసం సహకరించాలని వలంటీర్లను కోరడం ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123(8)కు విరుద్ధమన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ కోసం ప్రచారం నిర్వహించాలని, పని చేయాలని వలంటీర్లను సీఎం కోరడం ఎన్నికల మూల సిద్ధాంతానికి వ్యతిరేకమని పిటిషన్‌లో పేర్కొన్నారు. సీఎస్, జీఏడీ ముఖ్యకార్యదర్శి, పంచాయతీరాజ్, పురపాలక, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, గ్రామ-వార్డు వలంటీర్లశాఖ ముఖ్యకార్యదర్శి, ఈసీ, ఏపీ సీఈవో, వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి; వ్యక్తిగత హోదాలో ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు తదితరులను ప్రతివాదులుగా చేర్చారు.

పిటిషన్‌లో ఏముందంటే....

"వైసీపీ తన రాజకీయ లక్ష్యాలను నెరవేర్చుకొనేందుకు గ్రామ-వార్డు వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చింది. సీఎం, మంత్రులు, వైసీపీ నాయకులు... వలంటీర్లు తమ పార్టీవారేనని బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. వీరికోసం ప్రభుత్వం ప్రజాధనాన్ని ఖర్చు చేస్తోంది. తమకు ఓటు వేయకుంటే పథకాలు రాకుండా చేస్తామని వలంటీర్ల ద్వారా వైసీపీ నేతలు... ప్రజలను బెదిరిస్తున్నారు. వలంటీర్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగలేదు. వారి నియామకం కోసం ఎలాంటి నోటిఫికేషన్ జారీ చేయలేదు. అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించలేదు. ప్రతిభను పట్టించుకోలేదు. అధికారపార్టీ కార్యకర్తలను, సానుభూతిపరులను వలంటీర్లుగా ఎంపిక చేశారు. గ్రామ-వార్డు సచివాలయ శాఖపై రూ.7770 కోట్లు ఖర్చుచేశారు. ఈ మొత్తాన్ని వలంటీర్లకే చెల్లించారు. రాజకీయ పార్టీ కార్యకర్తలకు ప్రజాధనం వెచ్చించడం రాజకీయ నిర్ణయం అవుతుందే తప్ప విధానపరమైన నిర్ణయం కాదు. గౌరవ వేతనంగా ఒక్కో వలంటీర్‌కు రూ.5వేలు చొప్పున రూ.1200 కోట్లు కేటాయించారు. వారి శిక్షణా కార్యక్రమాలకు 13.5 కోట్లు ఖర్చు చేశారు. వార్డు వలంటీర్లకు జీతాల కింద రూ.243 కోట్లు, శిక్షణ కోసం రూ.3.44కోట్లు కేటాయించారు. వైసీపీ, సీఎం జగన్ తమ ప్రయోజనాల కోసం ప్రజా సొమ్ము లూటీ చేస్తున్నారు. ఈ సొమ్మును ఆ పార్టీ నుంచి, జగన్ నుంచి వసూలుచేయాలి. వలంటీర్లకు ఎలాంటి సర్వీసు నిబంధనలు లేవు. పర్యవేక్షించేందుకు ఎలాంటి వ్యవస్థా లేదు. దీంతో వీరు ఏ భయం లేకుండా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. వలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనడానికి వీల్లేదని ఈసీ స్పష్టంచేసింది. అయితే సీఎం జగన్ బహిరంగంగా ప్రతిరోజూ వలంటీర్లు వైసీపీ విజయం కోసం పని చేయాలని ప్రకటనలు చేస్తున్నారు. అంతేకాక వలంటీర్లను తమ పార్టీని ముందుండి నడిపే ప్రధాన సైనికులుగా అభివర్ణిస్తున్నారు. స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలను ప్రభావితం చేయడానికి వైసీపీ, జగన్.. వలంటీర్లను వాడుతున్నారు. ఇలాంటివాటిని అనుమతిస్తే స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలు సాధ్యపడవు"

వివేకా హత్యలో సునీత కుటుంబం పాత్ర!

- ఈ అనుమానంపైనా విచారణ జరగాలి: సజ్జల

అమరావతి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్యలో ఆయన కుమార్తె సునీత కుటుంబ సభ్యుల పాత్ర ఉందేమోననే అనుమానం చాలామందికి ఉందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'సీబీఐకి ఇచ్చిన కొన్ని వాంగ్మూలాలు లోతుగా చూస్తే అది కనిపిస్తోంది. దాన్ని తప్పించుకోడానికి దొంగే దొంగ అన్నట్లు తిప్పికొడుతున్నారేమో అనే అనుమానం వస్తోంది. విచారణ జరిగితే వాటి మీద కూడా జరగాలి. తన తండ్రిని ఎలా కిరాతకంగా గొడ్డలితో నరికి చంపాడో చెప్పినోడినే అక్కున చేర్చుకుని సోదరుడి కింద చూస్తున్న వీళ్లను ఏమనాలి? సునీత ఈరోజు ముసుగు తీసేసింది. చంద్రబాబు చేతిలో పావులా మారింది. ఆమె మాట్లాడినవన్నీ చంద్రబాబు పలికించిన చిలుక పలుకులే. ఎన్నికల వేళ రాజకీయ కుట్రతోనే ఢిల్లీలో సునీత ప్రెస్‌మీట్ పెట్టారు. నాడు వివేకాను ఓడించిన వ్యక్తులకే సునీత థ్యాంక్స్ చెప్తున్నారు. అన్యాయం జరిగిందని తప్పుడు ఆరోపణలు చేసి.. జగన్‌ను శిక్షించమనడం విచిత్రం. తన తండ్రిని కిరాతకంగా చంపినవాడు సునీతకు మంచోడెలా అయ్యాడు? ఆమె ఎవరి ప్రతినిధిగా మాట్లాడుతున్నారో, ఎవరి ప్రతినిధిగా ఇన్నాళ్లు తప్పుడు కేసు బిల్డ్ చేస్తున్నారో ఈ రోజు బయటపడింది. వైసీపీకి ఓటు వేయొద్దని సునీత నినాదం ఇవ్వడం ఏంటి? దీన్నిబట్టే ఆమె ప్రతిపక్షాలతో కలిసి పోయింది. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి చంద్రబాబు ఉసిగొల్పారు. గత ప్రభుత్వ హయాంలో హత్య జరిగితే విచారణ అప్పుడే ఎందుకు ముగించలేకపోయారు? ఆమె ప్రజాకోర్టులో తేలాలి అంటోంది.. అదే తేలుతుంది' అన్నారు. పవన్ కల్యాణ్ 24సీట్లు తీసుకుని 240 సీట్లు అనుకుంటే ఎలా అని సజ్జల వ్యాఖ్యానించారు. చంద్రబాబు పెట్టుకున్న ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ జనసేన అని సజ్జల విమర్శించారు.

వైసీపీకి ఓటేయొద్దు!

(మొదటి పేజీ తరువాయి)



వైఎస్సార్‌సీపీకి ఓటు వేయొద్దు" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఐదేళ్లలో అతి తక్కువ సందర్భాల్లో మాత్రమే మీడియా ముందుకు వచ్చిన సునీతా రెడ్డి.. శుక్రవారం ఢిల్లీలో సుదీర్ఘంగా విలేకరులతో మాట్లాడారు. వివేకా హత్య నుంచి తాజా పరిణామాల దాకా అనేక అంశాలపై స్పందించారు. వివేకా హత్య కేసులో సీఎం జగన్ పాత్రపైనా విచారణ జరగాలన్నారు. సీబీఐ దర్యాప్తు తీరుపై సందేహాలు వ్యక్తం చేశారు. "జగనన్న నోట విలువలు.. విశ్వసనీయత అనే మాటలు పదేపదే వింటుంటాం! మాట తప్పను మడమ తిప్పను... నా అక్క, నా చెల్లెమ్మ అని పదేపదే అంటుంటారు. మా నాన్న విషయంలో ఇవన్నీ గుర్తుకు రావా? నేను ఆయన చెల్లెలినే కదా? ఈ చెల్లెలి విషయంలో ఏమయ్యాయి విలువలు? ఈ చెల్లెమ్మకిచ్చిన మాట ఏమైంది?" అని సునీత ప్రశ్నించారు. ఆయా అంశాలపై సునీతా రెడ్డి ఏమన్నారంటే...

ఎమ్మెల్సీ ఎన్నికలప్పుడే...

మార్చి 15కి నాన్నను చంపేసి ఐదేళ్లు అవుతుంది. సాధారణంగా హత్య కేసులో నాలుగైదు రోజుల్లో ఎవరు చేశారన్నది తెలిసిపోతుంది. ఈ కేసులో ఐదేళ్లయినా ఇంకా ఎందుకు తెలియడం లేదు? ఇది ఐదేళ్ల క్రితం జరిగిన హత్య అయినప్పటికీ దీని మూలాలు 2017లోనే ఉన్నాయి. ఆ రోజున ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకానంద రెడ్డి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఆయనను మోసం చేశారు. సొంత వాళ్ల మద్దతు లేక ఆయన ఓడిపోయారు. దాంతో ఆయన వెనక్కి తగ్గుతారని భావించారు. కానీ, ఆయన రెట్టింపు బలంతో జనంలోకి వెళ్లడం మొదలుపెట్టారు. ఎంత ప్రయత్నించినా ఈయన్ని అణచివేయలేక పోతున్నామని వారిలో భయం మొదలైంది. అదే ఆయన హత్యకు దారి తీసింది. అప్పట్లో మాకిదంతా అర్థం కాలేదు!

మన మధ్యే 'హంతకులు'

చాలాసార్లు క్రిమినల్ కేసులలో హంతకులు మనమధ్యనే ఉంటారు. కానీ.. మనం అనుమానించలేం. గుర్తించలేం. వివేకా హత్య జరిగిన తర్వాత మేం మార్చురీ దగ్గర ఉన్నప్పుడు ఎంపీ అవినాశ్ రెడ్డి నా దగ్గరకు వచ్చి.. పెదనాన్న ఆ రోజు రాత్రి 11:30 వరకు నా కోసం ప్రచారం చేశారని చెప్పారు. మూడు నాలుగు రోజుల తర్వాత కేంద్ర ఎన్నికల కమిషనర్ వద్దకు ధర్మారెడ్డి (ప్రస్తుతం టీటీడీ ఈవో) దగ్గరుండి తీసుకెళ్లారు. వాళ్ల నుంచి అంతగా సాయం వస్తుంటే వారిని అనుమానించలేం కదా? అప్పుడే ఈ కేసు సీబీఐకి అప్పగించాలని మా అమ్మ పిటిషన్ వేశారు. జగనన్న కూడా కేసు సీబీఐకి ఇవ్వాలని పిటిషన్ వేశారు. దాంతో అంతా సక్రమంగానే జరుగుతోందని భావించా! ఎన్నికలు ముగిసిన తర్వాత జగనన్న ముఖ్యమంత్రి అయ్యారు. అప్పుడు సీఎం జగన్‌ను కలిస్తే.. 'చిన్నాన్నను చంపిన వారిని నేను పట్టుకోకుంటే ఎవరు పట్టుకుంటారు? నేను దీనిని పరిష్కరిస్తాను. నిందితులను గుర్తిస్తాం. పట్టుకుంటాం" అని హామీ ఇచ్చారు. నేనూ నమ్మాను!

ఆ రోజే జగన్ నైజం అర్థమైంది!

వివేకానందరెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహావిష్కరణకు జగనన్నను పిలిచాం. ఆ రోజే కియా ఫ్యాక్టరీలో ఒక ప్లాంట్‌ను సీఎం ప్రారంభించాల్సి ఉంది. అయితే, అక్కడిదాకా వచ్చి వివేకా విగ్రహావిష్కరణకు కూడా రావాల్సి వస్తుందని ఏదో నెపంతో ఆ కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. ఆ తర్వాత ఈ కేసు చూస్తున్న విచారణాధికారులు, పోలీసు అధికారులు మారిపోయారు. ఒక రోజు కుటుంబ సమావేశంలో సీఎంగా, నా అన్నగా సహకరించాలని, సీబీఐ విచారణ కోసం ఒత్తిడి తేవాలని జగన్‌ను అడిగాను. 'సీబీఐకి వెళ్తే అవినాశ్ బీజేపీలోకి వెళ్తాడు' అని ఆయన బదులిచ్చారు. అంతేకాదు, 'సీబీఐకి ఇస్తే నాపై 11 కేసులున్నాయి.. అలాగే ఇది 12వ కేసు అవుతుంది' అన్నారు. ఇలా సంబంధం లేకుండా సమాధానం చెప్పడం ఆశ్చర్యం కలిగించింది. ఆ తర్వాత నాపైనా, నా భర్తపైనా అనుమానం వచ్చేలా మాట్లాడడం మొదలుపెట్టారు.

వైవీ, సజ్జల ఏమన్నారంటే...

"మమ్మల్నీ విచారించండి. అందరినీ విచారించండి. అంతిమంగా నాకు న్యాయం కావాలి" అని పదేపదే కుటుంబ సభ్యుల నుంచి అందరినీ కలిసి వేడుకుంటూనే ఉన్నా. వైవీ సుబ్బారెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిలను చాలాసార్లు కలిసి మాట్లాడా. సీబీఐ దర్యాప్తు కోరతానని అన్నప్పుడు... వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు మరి కొందరు వద్దని చెప్పారు. సుమారు రెండు, మూడు నెలల పాటు నా మనసు మార్చే ప్రయత్నం చేశారు. మరోవైపు... అంతకుముందు సీబీఐ విచారణ కోరుతూ జగన్ వేసిన పిటిషన్ వెనక్కి తీసుకోవడం మరింత విస్మయం కలిగించింది. చివరకు సీబీఐకి కేసును బదిలీ చేయాలని నేను కోర్టుకు వెళ్లాల్సి వచ్చింది.

కర్నూలులో అవినాశ్ డ్రామాలు..

వివేకా హత్య కేసులో ఏ5గా ఉన్న డి.శివశంకర్ రెడ్డిని సీబీఐ అరెస్టు చేయగానే సీన్ మొత్తం మారిపోయింది. 'నెక్స్ట్ ఎవరు?' అనే ప్రశ్న వస్తే... ఆ తర్వాత ఉన్నది వైఎస్ భాస్కర్ రెడ్డి, వైఎస్ అవినాశ్ రెడ్డి. దీంతో సీబీఐ అధికారులపైనే కేసులు పెట్టడం మొదలైంది. సీబీఐ అధికారులు కడప నుంచి వెళ్లిపోయేలా చేశారు. దర్యాప్తు త్వరగా పూర్తి చేయాలని, కేసు విచారణను తెలంగాణ హైకోర్టుకు మార్చాలని సుప్రీంకోర్టు ఆదేశించిన తర్వాతే మళ్లీ దర్యాప్తు మొదలైంది. స్థానిక ఎంపీగా, బాధ్యత కలిగిన వ్యక్తిగా కేసులో తనకు తెలిసిన విషయాలను చెప్పాల్సిన ఎంపీ అవినాశ్ రెడ్డి... విచారణకు రమ్మని సీబీఐ పిలిచినా తనకు వేరే పనులున్నాయని, సమయం కావాలని కోరడమేంటి? కర్నూలులో ఆస్పత్రి వద్ద జరిగిన డ్రామా అందరూ చూశారు. మొత్తం తమాషా! తమకు కావాల్సిన వ్యక్తి ఎదురుగా ఉన్నా.. సీబీఐ అధికారులు అక్కడకు వెళ్లలేకపోయారు. అవినాశ్‌కు బెయిల్ వచ్చిన తర్వాత సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. మళ్లీ దర్యాప్తు ఆగిపోయింది!

'అన్న'కు సూటి ప్రశ్నలు...

- "జగనన్న దుష్ట చతుష్టయం అంటుంటారు కదా! విపక్షాలకు ఏమైనా పేర్లు పెట్టండి. కానీ, వివేకానంద రెడ్డిని చంపిన దుష్టులను వదిలేస్తే ఎలా? వదిలేయడం కాదు.. వారికి వత్తాసు పలికి... అండగా నిలిస్తే తప్పు కాదా?
- మంచికి చెడుకు యుద్ధం అని అంటున్నారు కదా! ఇక్కడ ఏది మంచి? ఏది చెడు? చంపినవాళ్లను రక్షించడం మంచిదా?
- రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం అంటుంటారు. వివేకా కేసులో ఈ పెత్తందారులందరూ సాక్షులను ప్రభావితం చేస్తుంటే ఏం చేస్తున్నారు? కరోనా టైంలో విశాఖలో డాక్టర్ సుధాకర్ విషయంలో ఆయన కోసం ఎవరు పోరాడారు? ఒక ఎమ్మెల్సీ తన డ్రైవర్‌ను చంపేసి డోర్ డెలివరీ చేస్తే వారికి అండగా ఎవరు నిలబడ్డారు?

అండగా షర్మిల, ప్రజలు...

జగన్‌కు భయపడి కుటుంబంలో ఎవరూ మాకు అండగా ముందుకు రాలేదు. షర్మిల ఒక్కరే తొలినుంచీ అండగా నిలిచారు. ప్రజలూ మద్దతు తెలుపుతున్నారు. నాకు న్యాయం జరగాలని ఆకాంక్షిస్తున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్, మహాసేన రాజేష్, సీపీఐ నేత నారాయణ, సీపీఎం నేత గఫూర్, బీజేపీ నేతలు ఆదినారాయణ రెడ్డిలతో పాటు తులసిరెడ్డి, కొలికిపూడి శ్రీనివాస్, పట్టాభి, బొండా ఉమా, వర్ల రామయ్య, జడ శ్రవణ్ వంటివారెందరో నాకు మద్దతుగా నిలిచారు. అందరికీ ధన్యవాదాలు.

కాల్ లిస్ట్ విడుదల...

వివేకా హత్య రోజు తెల్లవారుజామున 1:37 నుంచి 5:18 గంటల వరకు వైఎస్ అవినాశ్ రెడ్డి, గంగిరెడ్డిల మధ్య జరిగిన కాల్ లిస్టును సునీత విడుదల చేశారు. కేసులో ఏ2గా ఉన్న సునీల్ యాదవ్‌కు అవినాశ్ రెడ్డితో సన్నిహిత సంబంధం ఉందన్నారు. తన తండ్రి హత్య జరిగిన రోజు రాత్రి 1:58 గంటలకు సునీల్ యాదవ్. అవినాశ్ రెడ్డి ఇంట్లోనే ఉన్నట్టు గూగుల్ లొకేషన్ కూడా చూపించిందని తెలిపారు. మరో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి తన తండ్రి హత్యకు ముందురోజు, హత్య జరిగిన రోజు ఉదయం అవినాశ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఇంటికి వెళ్లాడని తెలిపారు. హత్య జరిగిన రోజు ఉదయం అవినాశ్ రెడ్డి ఎక్కడ ఉన్నారో తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. కేసులో ఏ5గా ఉన్న శివశంకర్ రెడ్డి కొడుకు జైలుకు వెళ్లి దస్తగిరిని కలిసి ప్రలోభ పెట్టినట్టు తెలిసిందని సునీత తెలిపారు. దర్యాప్తు అధికారి రామ్‌సింగ్ బలవంతంగా వాంగ్మూలం ఇప్పించినట్లు చెబితే రూ.20 కోట్లు ఇస్తామని దస్తగిరికి చెప్పారన్నారు. అనేక విషయాల్లో స్పష్టత రావాల్సి ఉందని..అందుకే అవినాశ్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని ఆమె కోరారు.

పంచాయతీరాజ్.. అధిపతులు అవుట్..!

- జీఏడీకి బుడితి రాజశేఖర్
- ఫిషరీస్ కమిషనర్‌గా సూర్యకుమారి
- పీఆర్ హెడ్‌లకు ఒకేరోజు స్థానచలనం
- అడుగులకు మడుగులు వత్తినా రాజశేఖర్‌కు తప్పని అవమానాలు!


బుడితి రాజశేఖర్


సూర్యకుమారి

అమరావతి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీరాజ్ నుంచి ఒకేసారి ఇద్దరు ఉన్నతాధికారులను ప్రభుత్వం తప్పించింది. ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్‌కు కనీసం పోస్టు ఇవ్వకుండా సాధారణ పరిపాలన శాఖలో (జీఏడీ) రిపోర్టు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సూర్యకుమారిని ఫిషరీస్ కమిషనర్‌గా బదిలీచేశారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేస్తున్న ముఖ్య అధికారితో వచ్చిన భేదాభిప్రాయాలే రాజశేఖర్‌పై వేటుకు కారణమని సీఎంవో వర్గాల్లో చర్చ జరుగుతోంది. వాస్తవానికి, బుడితి రాజశేఖర్ తొలి నుంచి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నారు. ప్రభుత్వం ఏం చేయమంటే అది చేయడంతోపాటు, ప్రభుత్వ పెద్దలకు పూర్తిగా సహకరించారనే అభిప్రాయం ఉంది. పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉండగా, జగన్ ఆదేశాల ప్రకారం పనిచేసి.. అప్పట్లో తీవ్ర విమర్శలపాలయ్యారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి లభించిన తర్వాత ప్రభుత్వం ఆయనకు కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు బదిలీ చేసింది. ఈ మధ్య కాలంలో సీఎంవోకి, ఆయనకి మధ్య భేదాభిప్రాయాలు వచ్చాయి. సీఎం కార్యాలయంలో పని చేస్తున్న ముఖ్య అధికారితో ఆయనకు కొద్దిరోజులుగా పడటం లేదు. సీఎంవో అధికారికి అనుచరునిగా ఉన్న వ్యక్తి పంచాయతీరాజ్‌లో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆయన నిర్ణయాలను బుడితి రాజశేఖర్ వ్యతిరేకిస్తున్నారు. అక్కడ నుంచి వచ్చిన ఫైల్స్‌ను నెగటివ్ చేస్తున్నారు. దీంతో సదరు సీఎంవో అధికారి.. రాజశేఖర్‌పై కన్నెర్ర చేశారని చెబుతున్నారు. "మా నిర్ణయాలనే అడ్డుకుంటావా? మేం చెప్పినవి చేయవా" అంటూ బదిలీ అస్త్రం ప్రయోగించారు. చివరకు పోస్టింగ్ కూడా ఇవ్వలేదు. ఆయనతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సూర్యకుమారిపై కూడా బదిలీ వేటు పడింది. ఆమెను పంచాయతీరాజ్ నుంచి తప్పించి ఫిషరీస్ కమిషనర్‌గా బదిలీ చేశారు. పంచాయతీరాజ్ నుంచి ఒకేసారి ఇద్దరు కీలక అధికారులను బదిలీ చేయడం ఐఏఎస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

శశిభూషణ్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు..

జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్‌కు బుడితి రాజశేఖర్ స్థానంలో పంచాయతీరాజ్ శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఫిషరీస్ కమిషనర్‌గా ఉన్న కె.కన్నబాబును సూర్యకుమారి స్థానంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌గా నియమించారు. పర్యాటక శాఖ ఎండీగానూ ఆయన అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. ఐఏఎస్ అధికారి ఎండీ ఇంతియాజ్ రాజకీయాల్లోకి రావడంతో, ఆయన తన సర్వీసుకు రాజీనామా చేశారు. ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించిన ఆయనకు కర్నూలు సీటును జగన్ కేటాయించారు. దీంతో ఇప్పటివరకు ఆయన నిర్వహించిన మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీ, సెర్ప్ సీఈవో, ఆడిషనల్ సీసీఎల్‌ఏ బాధ్యతలను కొత్త వారికి అప్పగించారు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కె.హర్షవర్ధన్‌కు మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీగా అదనపు బాధ్యతలు కట్టబెట్టారు. ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ డి. మురళీధర్‌రెడ్డికి సెర్ప్ సీఈవోగా అదనపు బాధ్యతలు ఇచ్చారు. హౌసింగ్ ఎండీ కె.వెంకటరమణ రెడ్డికి అదనపు సీసీఎల్ఏ, సీసీఎల్ఏ సెక్రటరీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.

ప్రైవేటు బీఈడీ కళాశాలలకు ఊరట

- ఈడబ్ల్యూఎస్ కోటా సీట్ల భర్తీకి హైకోర్టు అనుమతి

అమరావతి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు బీఈడీ కళాశాలల యాజమాన్యాలకు హైకోర్టులో ఊరట లభించింది. అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూఎస్) కోటా కింద 10శాతం సీట్ల భర్తీని తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ సదరన్ రీజినల్ కమిటీ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను హైకోర్టు సస్పెండ్ చేసింది. అవకతవకలకు పాల్పడిన కొన్ని ప్రైవేటు కళాశాలలపై విచారణ జరుగుతుందనే కారణంతో ఈడబ్ల్యూఎస్ కోటా అందకుండా చేయడానికి వీల్లేదని పేర్కొంది. ఆ కళాశాలలపై విచారణను కొనసాగించడానికి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అవరోధం కాబోవని తెలిపింది. విచారణను వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. బీఈడీ కళాశాలల్లో ఈడబ్ల్యూఎస్ కోటా కింద 10 శాతం సీట్ల భర్తీని తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ సదరన్ రీజినల్ కమిటీ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ వినుకొండకు చెందిన శ్రీవివేకానంద కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌తో పాటు మరో 19 కాలేజీల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. ఈ వ్యాజ్యం శుక్రవారం విచారణకు రాగా పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఎ.సత్యప్రసాద్ వాదనలు వినిపించారు. ఈడబ్ల్యూఎస్ కోటా కింద సీట్ల భర్తీకి అనుమతించకపోవడం ప్రాథమిక హక్కులను హరించడమేనని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ... సీట్ల భర్తీలో ప్రైవేటు కాలేజీలు అవకతవకలకు పాల్పడుతున్నాయని, వాటిపై విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఈడబ్ల్యూఎస్ కోటా కింద సీట్ల భర్తీని నిలుపుదల చేశారని చెప్పారు. ఈ వాదనను న్యాయమూర్తి తప్పుబట్టారు.

హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్

అమరావతి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): హెల్త్ కార్డుల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబును ఉద్యోగ సంఘాల నేతలు కోరారు. వెలగపూడి సచివాలయంలో ఉద్యోగ సంఘాల నేతలతో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు అనేక సమస్యలను అధికారులను దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా హెల్త్ కార్డుల సమస్యలు ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే అర్హత కలిగిన కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాల నేతల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కృష్ణబాబు హామీ ఇచ్చారు.

రాజకీయ పార్టీలకు వర్క్‌షాపులు

- ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీకి ప్రాధాన్యం: మీనా

అమరావతి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులను ఎన్నికల ప్రక్రియలో పూర్తిస్థాయిలో భాగస్వాములను చేసేందుకు అవసరమైన వర్క్‌షాపులను ఈ నెల 10వ తేదీలోపు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్‌కుమార్ మీనా జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఆరోపణలకు తావు లేకుండా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు వీరి సహకారం, భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. అందుకే ఎన్నికల షెడ్యూల్ ఖరారు కాకముందే వర్క్‌షాపులను నిర్వహించాలని నిర్దేశించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల సంసిద్ధతకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటరు గుర్తింపు కార్డుల ముద్రణ పూర్తయిన వెంటనే జిల్లా ఎన్నికల అధికారులకు అందుతున్నాయని, వీటి పంపిణీకి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, దీని కోసం ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ ఫారంలను పరిష్కరించడంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారులు తప్పని సరిగా సందర్శిస్తూ, స్థానికులతో తరచుగా సమావేశాలు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతుల కల్పనపై జిల్లాల్లో ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆయన సమీక్షించారు.

'కోనసీమ'లో జే ట్యాక్స్!

(అమలాపురం, ఆంధ్రజ్యోతి)

మనసు పడితే దోపిడీ...కన్నుపడితే భూకబ్జాలు...ఆదేశిస్తే అక్రమాలన్నీ సక్రమాలే...డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు ముఖద్వారంలోని ఆ నియోజకవర్గంలో ఆ ఎమ్మెల్యే మట్టి, ఇసుక దందాలతో పులిసిపోయారు. ఏకంగా నదీగర్భాలను సైతం కొల్లగొట్టి రూ.కోట్లు వెనకేసుకున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ లే-అవుట్లు వెలసినా, అపార్టుమెంట్లు కట్టినా, భూముల రిజిస్ట్రేషన్లు జరిగినా ఎమ్మెల్యేగారి పేరిట 'జె ట్యాక్స్' వసూలు చేయాల్సిందే. ప్రతి పనిలోనూ వాటాలు దొరుకుతుండటంతో కొందరు అధికారులు పిలుపువస్తే చాలు పరుగులు పెడుతున్నారు. బడుగు, బలహీనవర్గాల ఇళ్ల స్థలాల పేరుతో రూ.కోట్లు నొక్కేయడమే కాకుండా ఆ స్థలాల మెరక పేరిట ఏకంగా మట్టి మాఫియానే సృష్టించారు. ప్రతి పనికీ రేట్లు నిర్ణయించి ఫైనాన్షియల్ సెటిల్‌మెంట్లు చేస్తూ ఆయన సమీప బంధువొకరు షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారు. ప్రశ్నించే వారిపై కేసులు పెట్టి వేధించడం, వ్యాపార సంస్థల నుంచి దౌర్జన్యంగా మామూళ్లు వసూలు చేయడం, మద్యం షాపుల నుంచి అదనపు అద్దె నుంచి అక్రమ మద్యం విక్రయాల వరకు... ఇలా ఒక్కటేంటి నియోజకవర్గ ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు ఆ ఎమ్మెల్యేపై వెల్లువెత్తుతున్నాయి. సీఎం జగన్ హయాంలో సామాజికవర్గ బలాన్ని వాడుకొని కోనసీమ జిల్లా వైసీపీ నేతలను శాసించే స్థాయికిచేరారు. ఆయన తండ్రి రెండు పర్యాయాలు ఎమ్మెల్యే. ఆ రాజకీయ వారసత్వం దన్నుతో వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో కాంగ్రెస్ నుంచి యువ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జగన్ వైసీపీ పార్టీని పెట్టగానే అందులో చేరి.. వరుసగా రెండుసార్లు విజయం సాధించారు. హ్యాట్రిక్ కొట్టేందుకు విచ్చలవిడిగా ఆయన అధికార దుర్వినియోగానికి తెగబడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.

బదిలీలే బహుమానం..వేధింపులే శరణ్యం...

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ర్యాంపుల్లో అత్యధికం ఈ నియోజకవర్గంలోనే ఉన్నాయి. ఇక్కడి నుంచి నిత్యం వందల లారీల ఇసుక అటు ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా, ఇటు విశాఖపట్నం జిల్లాలకు అక్రమంగా తరలిపోతోంది. ఇసుక ర్యాంపులపైనే రూ.కోట్లు ఆ ఎమ్మెల్యే ఆర్జించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక ర్యాంపుల పారదర్శకతకు పాతరేసిన జిల్లా యంత్రాంగం, ఎన్నిసార్లు న్యాయస్థానాల నుంచి హెచ్చరికలు వచ్చినా వాటన్నిటినీ బేఖాతరు చేస్తోంది. గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతుల కోసం అడిగినప్పుడు తప్పుడు ధ్రువీకరణ అందజేస్తున్నారు. జగన్ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఎస్ఈబీ అధికారులు ఈ నియోజకవర్గ పరిధిలో ఎన్ని అక్రమాలు జరిగినా పట్టించుకోరు. పోలీసు, రెవెన్యూ అధికారులు సదరు ఎమ్మెల్యే కనుసన్నల్లోనే విధులు నిర్వర్తించాలి. లేదంటే వారికి బదిలీలే బహుమానం. వేధింపులే శరణ్యం. తన నియోజకవర్గంలో 12వేల మంది నిరుపేదలకు జగనన్న కాలనీల పేరిట పట్టాలు పంపిణీ చేశామని ఆ నేత చెప్పుకొంటారు. కానీ, ఇప్పటికీ లబ్ధిదారులకు ఆ స్థలాలను అప్పగించలేదు. కానీ, ఆ పేదల ఇళ్ల స్థలాల మెరక పేరుతో గత మూడేళ్లుగా మట్టి దోపిడీ యథేచ్ఛగా సాగిపోతోంది. గౌతమి, వశిష్ఠ నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న వందల ఎకరాల లంక భూములను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. ఇదేమిటని అడిగే అధికారులే కరువయ్యారు.



ఆ ఎమ్మెల్యే అనుచరులు కొందరు బ్రోకర్ల అవతారం ఎత్తి హస్తలాఘవం చూపుతున్నారు. మద్యంషాపుల కోసం బిల్డింగులను లీజుకు తీసుకుంటారు. వాటిని ప్రభుత్వానికి ఎక్కువ రేటుకు లీజుకు ఇస్తూ జేబులు నింపుకొంటున్నారు. ఉదాహరణకు ఒక మద్యం షాపును రూ.10వేలకు లీజుకు తీసుకుని అదే షాపును రూ.20వేల నుంచి రూ.30వేలకు ప్రభుత్వానికి అంటగడుతున్నారు. ఈ నియోజకవర్గంలో మద్యం ఏరులై పారుతోంది. ఎంతగా అంటే.. నేరుగా డిస్టలరీల నుంచి మద్యం ఇక్కడ కొన్ని ప్రాంతాలకు సరఫరా అవుతోందని, ఇతర రాష్ట్రాల బ్రాండ్లతోపాటు సొంత మేడ్ మద్యం కూడా తయారుచేసిన ఆనవాళ్లు ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గంజాయి ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా లభ్యమవుతోందని గతంలో భారీగా పట్టుబడిన కేసుల ఆధారంగా తెలుస్తోంది.

భూ కబ్జాలు.. లేఅవుట్లపై దందాలు..

ఆ ఎమ్మెల్యే కన్ను పడిందంటే చాటు విలువైన ఆస్తులు ఆయన సొంతం కావాల్సిందే. బ్రాహ్మణ కుటుంబాలకు చెందినవారి ఆస్తులను నయానో, భయానో వారి నుంచి స్వాధీనం చేసుకున్న ఉదంతాలెన్నో ఉన్నాయి. వినకపోతే వారి బ్యాంకు అకౌంట్లలో సొమ్ములు జమచేసి మరీ ఆ భూములను కబ్జా చేస్తున్నారు. ఈ వ్యవహారంలో గ్రామస్థాయిలో కొందరు పంచాయతీ కార్యదర్శులే బ్రోకర్లుగా పనిచేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. దీనికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా, నిజాయితీగా డ్యూటీ చేయాలని ప్రయత్నించినా కేసులు, వేధింపులే బహుమానం. ఓసారి దళిత యువకులపై కఠినమైన సెక్షన్లతో కేసులు పెట్టించిన వ్యవహారంలో ఆ ఎమ్మెల్యే పాత్ర కీలకమంటూ దళిత సంఘాలు రోడ్డెక్కాయి. ఇక మట్టి, ఇసుక మాఫియా, ఏ పనినైనా ఎదిరించే వారిపై రౌడీ షీట్లు తెరుచుకుంటాయి. పోలీసుశాఖ అధికారులు ఆ ఎమ్మెల్యే అక్ర మ దందాలకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

ఇంటి నుంచే షాడో పాలన!

ఎమ్మెల్యే సమీప బంధువొకరు అన్నీతానై షాడో ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారు. అధికారులను ఇంటికి రప్పించుకుని పనులు పురమాయిస్తుంటారని చెబుతారు. రోడ్లు, ఇతర భవన నిర్మాణాలకు సంబంధించిన అంచనాలు ఎలా తయారుచేయాలో కూడా ఎమ్మెల్యే ఇంటి నుంచే షాడో ఎమ్మెల్యే ఆదేశిస్తుంటారట! వాటిని అధికారులు కచ్చితంగా పాటించాల్సిందే. ఆయన ఇంటికే వచ్చి ఫైళ్లపై కొందరు అధికారులు సంతకాలు చేయాల్సిన పరిస్థితి! పంచాయతీరాజ్ శాఖలో చేయని పనులకు సైతం కొందరు అధికారులు బిల్లులు చెల్లించారు. దీనికిగాను రూ.లక్షల్లోనే లాభపడినట్టు చెబుతున్నారు. బదిలీలకు భారీగానే గతంలో సొమ్ములువసూలు చేశారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. నియోజకవర్గంలోని ప్రసిద్ధి చెందిన ఆలయంలో అన్నదాన నిధులు కైంకర్యం చేయడంతోపాటు'సూపర్ ఛైర్మన్'గా అక్కడ అధికారాలు చెలాయిస్తుంటారని చెబుతున్నారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt.Ltd Printed and Published at Aamoda Press, Door no.1078, Vengalayapalem village, Guntur Rural Mandal, Guntur, Editor: K. Srinivas. Phone No: (0863)2512379,2512376 , RNI no.APTEL/2003/9781. Managing Director : Vemuri Radha Krishna. Founder: K.L.N.Prasad.

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ముస్లింలను ఆదరించి అభివృద్ధి చేసింది టీడీపీయే!

● యరపతినేని సమక్షంలో టీడీపీలో చేరిన పెదలాల

దాచేపల్లి, మార్చి 1 : గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకుడు యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో ముస్లిం సీనియర్ నాయకుడు షేక్ పెదలాలతో పాటు మరో 50 కుటుంబాలు టీడీపీ కండువా కప్పుకున్నాయి. శుక్రవారం దాచేపల్లిలోని చాపలగడ్డలో యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో షేక్ పెదలాల తన అనుచరులతో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ముస్లింలు హజ్‌యాత్ర వెళ్లేందుకు, మసీదుల అభివృద్ధికి, ఇమాంలకు వేతనాలు, షాదీఖానాల నిర్మాణాలు, ముస్లిం మహిళల వివాహానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. పెదలాల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ముస్లింలకు అండగా ఉందని, రానున్న ఎన్నికలలో ముస్లింలంతా ఐక్యంగా ఉండి టీడీపీ గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఇటీవల మృతి చెందిన టీడీపీ కార్యకర్త గాడిదల బుజ్జి కుటుంబసభ్యులను యరపతినేని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి నాగేశ్వరరావు, తంగెళ్ల శ్రీనివాస రావు, బెల్లంకొండ భద్రి, చింతపల్లి హసన్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ వలి, 2వ వార్డు కౌన్సిలర్ జానీబాషా, రుద్రాల అచ్చారావు, అక్కినపల్లి బాలయ్య, నెల్లూరి రామకోటయ్య, కూరాకుల నాగేశ్వరరావు, బొమ్మిరెడ్డి నారాయణ, షేక్ మహ్మద్ రఫీ, షేక్ తుల్లా, పట్టణ అధ్యక్షుడు షేక్ అహ్మదా తదితరులున్నారు.



పెదలాలకు టీడీపీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

రా.. కదలిరా సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి : కొమ్మాలపాటి



సభాస్థలిలో నాయకులతో మాట్లాడుతున్న కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

పెదకూరపాడు, మార్చి 1 : టీడీపీ ప్రతిష్ఠాత్మకంగా దాచేపల్లిలో చేపట్టనున్న రా.. కదలిరా కార్యక్రమానికి పెదకూరపాడు నియోజకవర్గం నుంచి టీడీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కోరారు. శుక్రవారం దాచేపల్లిలో బహిరంగ సభ జరిగే ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. కొమ్మాలపాటితో గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్, ఎంఎల్‌సీ చిరంజీవి ఉన్నారు. కాగా రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్ కోరారు. పెదకూరపాడులో రాష్ట్ర పరిశీలకులు బేగ్, బాలాజీ, రామకృష్ణ శుక్రవారం అర్తిమళ్ళ రమేష్‌తో కలసి చర్చించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, తెలుగు యువత నాయకులు మక్కెన సాగర్, మైనార్టీ సెల్ నాయకులు షేక్ అజ్మల్లా, ఎల్లలచెరువు సురేష్, పొదిలి వెంకటరావు, గోగులపాటి కోటేశ్వరరావు ఉన్నారు.

రా.. కదలిరా సభను జయప్రదం చేయాలి : బ్రహ్మారెడ్డి

మాచర్ల రూరల్, మార్చి 1 : గురజాల నియోజకవర్గం దాచేపల్లిలో శనివారం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆధ్వర్యాన జరగనున్న రా.. కదలిరా సభను జయప్రదం చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

● పిడుగురాళ్ల, మార్చి 1 : దాచేపల్లిలో శనివారం జరుగనున్న రా....కదలిరా బహిరంగసభకు టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని టీడీపీ నాయకులు పాండురంగ శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు కోరారు. సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో తరలిరావాలని టీడీపీ నాయకులు షేక్ బాబావలి, కొమ్మినేని రామచంద్రరావు, కనిగిరి శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు, సయ్యద్ అమీర్‌అలి, దియ్యా శ్రీను, వడ్డవల్లి సాంబశివరావు, మేకల సాంబశివరావు, జొన్నలగడ్డ శ్రీను, ఎల్‌వీఆర్, వున్నం సురేష్, బొల్లా శ్రీను, తురకా వీరస్వామి, వల్లెపు రామకృష్ణ, ముప్పాళ్ల సాంబయ్య, నెక్కంటి శ్రీను తదితరులు కోరారు.

దాచేపల్లి బహిరంగసభకు జనసైనికులు సన్నద్ధం

పిడుగురాళ్ల, మార్చి 1 : దాచేపల్లిలో శనివారం జరిగే రా...కదలిరా భారీ బహిరంగ సభకు గురజాల నియోజకవర్గంతో పాటు పల్నాడు ప్రాంత జనసైనికులు కూడా అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆ పార్టీ నేతలు కటకం అంకారావు, కామిశెట్టి రమేష్, బడిదెల శ్రీను, బొమ్మా శ్రీనివాసరావు, దూదేకుల ఖాశింసైదా కోరారు. వైసీపీ దుష్టపాలనను సాగనంపేందుకు టీడీపీ, జనసేన పార్టీలు కలిసి పోరాటం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు నార్ల శ్రీనివాసరావు, మందపాటి దుర్గారావు, అంబటి మల్లి, తోట నాగేశ్వరరావు, నలబోతుల శ్రీను, కామిశెట్టి నాగేశ్వరరావు, చింతకాయల కల్యాణ్, ఉప్పిడి నరసింహారావు, యర్రాన రామకృష్ణ, పసుపులేటి నరసింహారావు, ఆకుల సుబ్బారావు, సూరం శ్రీను వున్నారు.

● మాచవరం, మార్చి 1 : దాచేపల్లి పట్టణ సమీపంలో శనివారం జరుగనున్న రా....కదలిరా....సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ శ్రేణులు తరలిరావాలని టీడీపీ మండల అధ్యక్షుడు బడిగుంచల వెంకటేశ్వర్లు, నరసరావుపేట పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి యడ్లపల్లి రామారావు శుక్రవారం తెలిపారు. గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగనున్న ఈ సభకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నా రని, మండల పరిధిలోని అన్ని గ్రామాల పార్టీ శ్రేణులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

● క్రోసూరు, మార్చి 1 : నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో శనివారం దాచేపల్లిలో జరగనున్న రా.. కదలి రా సభకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా తరలిరావాలని పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు క్రోసూరులో విలేకరులతో మాట్లాడారు. నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలతో పాటు అనేక మంది ముఖ్య నేతలు ఈ సభలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నారని వారు తెలిపారు. విలేకరులతో టీడీపీ సీనియర్ నాయకులు కాంద్రు కాశయ్య, నలజాల సదాశివరావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు దుద్దుల యోహాన్, అనుముల వెంకట రామిరెడ్డి, గుడిపాడు బాషా, నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షుడు తోకా వెంకటరావు, అనంతవరం సర్పంచ్ పిల్ల కతుపుల రామయ్య, నియోజక వర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు గాదె సూర్యనారాయణ, టీడీపీ నాయకులు అనుమాల పూర్ణ పాల్గొన్నారు.

● ముప్పాళ్ళ మార్చి 1: టీడీపీ, జనసేన గెలుపు రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎంతో అవసరమని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మండల పరిశీలకుడు కోట వీరబాబు అన్నారు. ముప్పాళ్ళలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈనెల 2న దాచేపల్లిలో జరిగే రా..కదలిరా సభకు తరలివెళ్ళేందుకు టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. సమావేశంలో వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను సీఎం జగన్ చేస్తున్నాడని అన్నారు. రా.. కదలిరా సభకు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తురకపాలెం సర్పంచ్ మల్లవరపు చంద్రశేఖర్, మండల నాయకులు రావిపాటి మధుబాబు, రావిపాటి నానయ్య, పఠాన్ లీలాఫర్, గంగారాం ఖాశిం, అత్తోట వెంకటకృష్ణ, క్రిష్టిపాటి సుబ్బారెడ్డి, డబ్బుకొట్టు నారాయణ, కందుల మనోజ్, మాబు సుభాని, తెల్లజర్ల వెంకటేశ్వర్లు, నాగులా, రావెళ్ళ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయటమే ధ్యేయం : వెన్నా

బెల్లంకొండ, మార్చి 1 : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయటమే తన ధ్యేయమని గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి అన్నారు. బెల్లంకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ నాయకులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బెల్లంకొండ సర్పంచ్ జ్యోతి సముద్రం, మండల బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు, టీడీపీ నాయకుడు కల్లం హరనాథరెడ్డి, వెన్నా సీతారామిరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, గుడిసె కొండయ్య, వర్ల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, పక్కల వెంకట రామిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇబ్రహీం, ఓర్సు రాంబాబు, నాగమణి బాయి పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన రా.. కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి అన్నారు. బెల్లంకొండలో శుక్రవారం సాయంత్రం సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ శనివారం దాచేపల్లిలో జరిగే బహిరంగ సభకు బెల్లంకొండ మండలం నుంచి భారీ ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు కదలిరావాలని సూచించారు.



సభా ప్రాంగణం పరిశీలిస్తున్న యరపతినేని, గొట్టిపాటి తదితరులు



దాచేపల్లిలో ఫ్లెక్సీలతో పసుపుమయంగా మారిన రహదారి

దాచేపల్లి పసుపుమయం

దాచేపల్లి, మార్చి 1: రా కదలిరా సభతో దాచేపల్లి పసుపుమయమైంది. దాచేపల్లి పట్టణం అంతా ఫ్లెక్సీలు, టీడీపీ, జనసేన జెండాలతో నిండిపోయింది. ప్రధాన రహదారి కూడా పసుపుమయంగా మారింది. హెలిప్యాడ్ నుంచి సభావేదికకు వెళ్లే రహదారికి ఇరువైపులా చంద్రబాబుకు స్వాగతం పలుకుతూ పెద్దఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణం వద్ద సాంస్కృతిక ప్రదర్శనల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నేతృత్వంలో ఒక్క గురజాల నియోజకవర్గం నుంచే 60 వేల మందికి పైగా తరలివస్తారని అంచనా. వ్యవధి తక్కువగా ఉన్నప్పటికీ వేదిక, జనసమీకరణకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను యరపతినేని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

లక్ష మందితో సభ : యరపతినేని

దాచేపల్లిలో శనివారం జరిగే రా.. కదలిరా బహిరంగసభకు లక్ష మంది హాజరవుతారని యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఆత్మగౌరవ యాత్ర స్ఫూర్తితో ఆనాడు టీడీపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఆ మాదిరిగానే రా.. కదలిరా సభతో వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి టీడీపీ వస్తుందని తెలిపారు. ఐదేళ్లపాటు వైసీపీ పాలనలో టీడీపీ శ్రేణులు పడిన ఇబ్బందులు, అవ మానాలను కసిగా మార్చుకుని నేడు చంద్రబాబు సభను విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుడిలా తరలిరానున్నారన్నారు. ఏర్పాట్ల ను పార్టీ నేతలతో పాటు కంచేటి శివ, యరపతినేని తనయుడు నిఖిల్, దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, గుంటుపల్లి నాగేశ్వరరావు, నాతాని ఉమామహేశ్వరరావు, షేక్ యాసిన్, ఆట్ల వెంకటరెడ్డి, బెల్లంకొండ భద్రి, తంగెళ్ల శ్రీనివాసరావు, రుద్రాల అచ్చారావు, నెల్లూరి రామకోటయ్య పర్యవేక్షించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న బ్రహ్మారెడ్డి

పిన్నెల్లి బ్రదర్స్‌ను తరిమికొడితేనే నియోజకవర్గ అభివృద్ధి

● టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి బ్రహ్మారెడ్డి

విజయపురిసౌత్, మార్చి 1 : పిన్నెల్లి బ్రదర్స్‌ను తరిమికొడితేనే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం రాత్రి మాచర్ల మండలం కొప్పునూరులో వైసీపీ నేత సింగారెడ్డి సుధాకరరెడ్డి ఆధ్వర్యాన 50 వైసీపీ కుటుంబాలు బ్రహ్మారెడ్డి సమక్షంలో గ్రామంలో ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వీరికి బ్రహ్మారెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే చుక్క నీరు కూడా లేకుండా చేశారన్నారు. తనకు అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గ్రామానికి చేరుకున్న బ్రహ్మారెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, గుండాల శ్రీనివాసరావు, మద్దిగపు వెంకట్రామిరెడ్డి, పసుపులేటి బ్రహ్మానాయుడు, జల్లెల కొండలు, అంజి, కొండ, నోముల నాగరాజు, ముడిగే కోటేశ్వరరావు, గుండాల చిన శ్రీను, నెమలితోక వీరాంజి పాల్గొన్నారు.

టీడీపీ నేతలపై ఎస్సీ ఎస్టీ కేసు

రెంటచింతల, మార్చి 1 : తుమ్మకోట గ్రామంలో గత నెల 28న కర్రా షైబేలయ్యపై దాడి చేసిన కేసుకు సంబంధించి ఆరుగురు టీడీపీ నేతలపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. వారిలో నార్లగడ్డ బ్రహ్మం, నార్లగడ్డ లింగయ్య, యరగాని యాదయ్య, సబగాని బ్రహ్మం, నాగం వెంకటేశ్వర్లుతో పాటు జె.శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

చిన్నారులపై వీధి కుక్కల దాడి

దాచేపల్లి, మార్చి 1: దాచేపల్లి నగర పంచాయతీ కార్యాలయం పక్కవీధిలో శుక్రవారం సాయంత్రం చిన్నారులపై వీధి క్కులు దాడి చేశాయి. పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన చిన్నారులు బ్యాగ్‌లు ఇంట్లోపడేసి ఇంటి ముందు ఆడుకుంటున్నారు. కుక్కలు ఒక్కసారిగా దాడిచేసి ఏకంగా ఆరుగురు చిన్నారులను గాయపరిచాయి. తల్లిదండ్రులు కుక్కలను బెదిరించగా చిన్నారులను వదిలి పరుగులు తీశాయి. నగర పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే కుక్కలను పట్టుకొని కట్టడి చేయాలని, తమను ఇబ్బందుల నుంచి కాపాడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

పథకాల అమలుపై కలెక్టర్ సమీక్ష

సత్తెనపల్లి, మార్చి 1 : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై శుక్రవారం మునిసిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కలెక్టర్ ఎల్.శివశంకర్ సమీక్ష చేశారు. ఆర్డీవో మురళీకృష్ణ, కమిషనర్ షమ్మి, సచివాల య ఉద్యోగులతో వివిధ అంశాల పై చర్చించారు. అనంతరం పట్టణంలోని 25వ వార్డులో నవోదయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న సమస్యలు తెలుసుకొనేందుకు గ్రామాల్లో గ్రామోదయం, పట్టణాల్లో నవోదయం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో 1.22 లక్షల ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. వార్డులో పారిశుధ్యం, వీధి లైట్లు తదితర అంశాల గురించి ప్రజలతో మాట్లాడారు. ముందుగా పురపాలక సంఘంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వారితో కలసి కలెక్టర్ టీ సేవించారు. వేసవి దృష్ట్యా పట్టణంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయసారథి, మునిసిపల్ మేనేజర్ నెట్టెం సాంబశివరావు పాల్గొన్నారు.

యువత భవిష్యత్ కోసం టీడీపీని గెలిపించాలి : కన్నా

సత్తెనపల్లి, మార్చి 1 : యువత భవిష్యత్ కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించాలని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని కన్నా కార్యాలయంలో శుక్రవారం మై ఫస్ట్ ఓటు ఫర్ సీబీఎన్ పోస్టర్లను తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు చిన్నబోయిన రాఘవయాదవ్‌తో కలసి ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రానున్న ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయటంతో పాటు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

దేచవరంలో గ్రామోదయం

నకరికల్లు, మార్చి 1 : మండలంలోని దేచవరంలో శుక్రవారం నిర్వహించిన గ్రామోదయం కార్యక్రమంలో జేసీ ఏశ్యామ్ ప్రసాదు విస్తృతంగా పర్యటించారు. దేచవరం మోడల్ స్కూల్‌లోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఉన్న పరిస్థితుల గురించి బాలికలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కే. లక్ష్మీనారాయణ, ఎంపీడీవో డీ.జయమణి, మండల ప్రత్యేక అధికారి బాలూ నాయక్, వైసీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, వీఆర్‌వో పెమ్మసాని వెంకట కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్‌కే అబ్దుల్ అలీం, అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

తోమాస్ మృతి పార్టీకి తీరని లోటు

అచ్చంపేట, మార్చి 1 : మండలంలోని తాళ్ళచెరువు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, యూనిట్ ఇన్‌చార్జ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రేపూడి తోమాస్ విజయ కుమార్(53) శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొమ్మాలపాటి శ్రీధర్ సతీమణి మాధవిలత తోమాస్ మృతదేహానికి నివాళులర్పించి మృతుని కుటుంబానికి రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు. సంతాపం తెలిపిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం తదితరులున్నారు.

సభను జయప్రదం చేయాలి

రాజుపాలెం, మార్చి 1 : దాచేపల్లిలో శనివారం జరిగే రా...కదలిరా సభను జయప్రదం చేయాలని టీడీపీ మండల పరిశీలకులు బొమ్మినేని వెంకట ప్రసాద్ తెలిపారు. శుక్రవారం రాజుపాలెం పార్టీ కార్యాలయంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభకు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాల్లో సామాన్యులకే పెద్దపీట వేయాలి : పీఆర్కే

రెంటచింతల, మార్చి 1 : ప్రముఖ శైవక్షేత్రం సత్రశాలలోని శ్రీగంగాభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి కల్యాణం సందర్భంగా నిర్వహించే శివరాత్రి ఉత్సవాల్లో దూరాభారం నుంచి వచ్చిన సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. సత్రశాలలో శుక్రవారం మహా శివరాత్రి పోస్టర్లను ఆవిష్కరించారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ బి.బ్రహ్మారెడ్డి, ఎంపీపీ పి.సంపూర్ణమ్మ, వైసీపీ మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమ, ఈవో నెమలిరెడ్డి, గొట్టం భాస్కరరెడ్డి, దుష్యంత్, గుండా కిషోర్, జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల్లో ఆధ్యాత్మికత పెంపొందించాలి : పీఆర్కే

కారంపూడి, మార్చి 1 : గ్రామాల్లో ఆధ్యాత్మికతను పెంపొందించాలని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని ఒప్పిచర్లలో శుక్రవారం నిర్వహించిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల మహోత్సవంలో ఎమ్మెల్యే పీఆర్కే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంగులూరి చిన వెంకటనరసయ్య, చిరుమామిళ్ల బుచ్చయ్యచౌదరి, నీళ్లంజయ్య, వంకాయలపాటి పిచ్చయ్య, చిరుమామిళ్ల శ్రీకాంత్, కూరాకుల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

దావులూరి సర్పంచ్ నాగమ్మ పదవి స్వీకారం

రెంటచింతల, మార్చి 1 : జెట్టిపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా దావులూరి నాగమ్మ పదవీ స్వీకార కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ పాశం శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ పి.సంపూర్ణమ్మ, వైసీపీ మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమ, శీలం అంజయ్య, రమేష్, ఎం.శివారెడ్డి, తిక్కా శ్రీను, బాలునాయక్, ప్రభాకర్, గుండా కిషోర్ పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు



వికాస్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా సరళిని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, తదితరులు

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నరసరావుపేట టౌన్, మార్చి 1: పల్నాడు జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంత వాతావరణంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. నరసరావుపేట పట్టణంలో 15 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 48 కేంద్రాలలో పరీక్షలు జరిగాయి. విద్యార్థులు తమకు కేటాయించి పరీక్షా కేంద్రాల వద్దకు ముందుగా వచ్చి రోల్ నంబర్లు చూసుకున్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పరీక్షలు 12గంటలకు జరిగాయి. ఇంటర్ మొదటి సంవత్సరం పల్నాడు జిల్లావ్యాప్తంగా 15618మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సిఉండగా 14912 మంది హాజరయ్యారని అధికారులు తెలిపారు. 706మంది గైర్హాజరు అయ్యారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు

నరసరావుపేట లీగల్, మార్చి 1: శుక్రవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా కేంద్రాల వద్ద పల్నాడు జిల్లా ఎస్పీ వై రవిశంకరరెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు పటిష్ఠమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్టు ఎస్పీ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకువెళ్ళకుండా పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. పరీక్షాకేంద్రాల పరిసర ప్రాంతాల్లో పరీక్షలు జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకున్నామన్నారు.

సినీపక్కీలో బైక్ చోరీ

నరసరావుపేట లీగల్, మార్చి 1: పట్టణంలో సినీ పక్కీలో మంచితనాన్ని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దొంగలు బైక్ చోరీ చేశారు. ఇటువంటి సంఘటన గురువారం పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లోని 60అడుగుల రోడ్డులోని సతీష్ రోడ్డులో చోటు చేసుకుంది. విద్యార్థులు ఎక్కువగా సంచరించే ఆ రోడ్డులో ఓ వ్యక్తి డ్రాప్ చేయాలని ఓ విద్యార్థిని అడిగాడు. దాంతో ఆ విద్యార్థి ఆ వ్యక్తిని డ్రాప్ చేశాడు. ఆ సమయంలో సదరు వ్యక్తి పెట్రోల్ బంకు దాకా వెళ్ళి వస్తానని మాయమాటలు చెప్పి విద్యార్థిని మాయచేసి ఏపీ 39 హెచ్‌పీ 4978 అనే నెంబరు గల స్కూటీని తీసుకు వెళ్ళిపోయాడని బాధితుడు తెలిపాడు. కాగా ఈ విషయమై మొదటి పట్టణ పోలీసు స్టేషన్‌లో వివరణ కోరగా తమకు ఎటువంటి సమాచారం లేదని, సమాచారం అందిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రేపు ఎస్ఎస్ఎన్ కళాశాలలో కంటి వైద్యశిబిరం

నరసరావుపేట కల్చరల్, మార్చి 1: పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఆదివారం అర్వపల్లి పాండురంగారావు, రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శంకర కంటి ఆసుపత్రి వారితో నిర్వహించనున్న ఈ వైద్యశిబిరం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జరుగుతుందని చెప్పారు. శిబిరానికి వచ్చేవారు రేషన్ కార్డు, ఓటర్ కార్డు, ఆధార్ కార్డు తీసుకురావలిసినదిగా వారు కోరారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం

వినుకొండ టౌన్, మార్చి 1: వినుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం శుక్రవారం పరిశీలించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తెలిపారు. బృం దంలో చైర్‌పర్సన్‌గా శివాజీ యూనివర్సిటీ కొల్హాపూర్ మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ అశోక్‌బోటే, కో ఆర్డినేటర్‌గా మధ్యప్రదేశ్ ఏపీఎస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ నారాయణ ఫారుక్, మెంబరుగా యూపీలోని ఖలీలాబాద్ హిరాలాల్‌రామ్ నివాస్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బ్రాజేష్‌కుమార్ త్రిపాటి కళాశాలను పరిశీలించి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని పాఠశాల పరిస్థితులపై విడివిడిగా సమావేశమై సమాచారాన్ని స్వీకరించారు. అనంతరం కళాశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేయడంతో పూర్వవిద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

వైసీపీది అధికార దుర్వినియోగం

● మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ మేటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, డాక్టర్ చదలవాడ, డాక్టర్ కడియాల తదితరులు

నరసరావుపేట టౌన్, మార్చి 1: తెలుగుదేశం పార్టీ నాయకుల మీద అక్రమ కేసులు బనాయించాలని జగన్‌రెడ్డి కొంతమంది అధికారులను, కొన్ని వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం నరసరావుపేట టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో బాబు ష్యూరిటీ భవిష్యతు గ్యారెంటీ మెటీరియల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జెండా సభ, ఉమ్మడి సభ, పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ప్రసంగాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలు కదిలి వచ్చాయన్నారు. 24 గంటలు తిరగకుండా జగన్‌రెడ్డి ప్రత్తిపాటి శరత్ గుర్తుకొచ్చాడన్నారు. ప్రత్తిపాటి శరత్‌మీద శంషాబాద్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టులో టెర్రరిస్టులను అరెస్టు చేసినట్లు తెల్లవారుజామున రెండు గంటలకు అరెస్టు చేసి విజయవాడలో పది పోలీస్‌స్టేషన్‌లు తిప్పి రాత్రి 12 గంటలకు న్యాయమూర్తి ముందు తీసుకువచ్చారన్నారు. ఒక భయానక వాతావరణం సృష్టించాలని, రాబోయే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే 15 రోజులలో 20 మంది తెలుగుదేశం పార్టీ నాయకుల మీద అక్రమ కేసులు బనాయించాలని జగన్‌రెడ్డి కొంత మంది అధికారులను, కొన్ని వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగంకు పాల్పడుతున్నారని అన్నారు. చివరకు ఇంట్లో మహిళలను కూడా తీసుకెళ్ళి కేసులలో పెట్టే స్థితికి జగన్‌రెడ్డి దిగజారాడన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా 160 స్థానాలు సాధిస్తామన్నారు. రా కదిలిరా బహిరంగ సభను జయప్రదం చేయాలని, నరసరావుపేట నుంచి ప్రతి ఒక్కరు కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు గురజాల నియోజకవర్గంలో దాచేపల్లి గురజాల మధ్యలో హైవే పక్కన రా కదిలిరా బహిరంగ సభ జరుగుతాఉందన్నారు. పెద్దఎత్తున టీడీపీ జనసేన శ్రేణులు కదిలిరావాలని కోరారు. సమావేశంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి పసుపుమయం



టీడీపీ ఫ్లెక్సీలతో పసుపుమయంగా మారిన రహదారి

దాచేపల్లి, మార్చి 1: రా కదలిరా సభతో దాచేపల్లి పసుపుమయమైంది. దాచేపల్లి పట్టణం అంతా ఫ్లెక్సీలు, టీడీపీ, జనసేన జెండాలతో నిండిపోయింది. ప్రధాన రహదారి కూడా పసుపుమయంగా మారింది. హెలిప్యాడ్ నుంచి సభావేదికకు వెళ్లే రహదారికి ఇరువైపులా చంద్రబాబుకు స్వాగతం పలుకుతూ పెద్దఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణం వద్ద సాంస్కృతిక ప్రదర్శనల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నేతృత్వంలో ఒక్క గురజాల నియోజకవర్గం నుంచే 60వేల మందికి పైగా తరలివస్తారని అంచనా. వ్యవధి తక్కువగా ఉన్నప్పటికీ వేదిక, జనసమీకరణకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను యరపతినేని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

లక్ష మందితో సభ: యరపతినేని

దాచేపల్లిలో శనివారం జరిగే రా.. కదలిరా బహిరంగసభకు లక్ష మంది హాజరవుతారని యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఆత్మగౌరవ యాత్ర స్ఫూర్తితో ఆనాడు టీడీపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఆ మాదిరిగానే రా.. కదలిరా సభతో వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి టీడీపీ వస్తుందని తెలిపారు. ఐదేళ్లపాటు వైసీపీ పాలనలో టీడీపీ శ్రేణులు పడిన ఇబ్బందులు, అవమానాలను కసిగా మార్చుకుని నేడు చంద్రబాబు సభను విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుడిలా తరలిరానున్నారన్నారు. ఏర్పాట్లను పార్టీ నేతలతో పాటు కంచేటి శివ, యరపతినేని తనయుడు నిఖిల్, దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, గుంటుపల్లి నాగేశ్వరరావు, ఎస్.ఉమామహేశ్వరరావు, షేక్ యాసిన్, ఆట్ల వెంకటరెడ్డి, బెల్లంకొండ భద్రి, టి.శ్రీనివాసరావు, రుద్రాల అచ్చారావు, నెల్లూరి రామకోటయ్య తదితరులు పర్యవేక్షించారు.



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న యరపతినేని శ్రీనివాసరావు, గొట్టిపాటి రవి తదితరులు

సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం: కలెక్టర్

నరసరావుపేట రూరల్, మార్చి 1: పల్నాడు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫామ్ 6,7,8 వాటిని సమస్యలను పరిష్కరించి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపుతున్నామని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ శ్రీ.ఎ.శ్యాం ప్రసాద్, డీఆర్వో వినాయకంతో కలిసి ఎన్నికల సంఘం సీఈవో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు చేపట్టండి

నరసరావుపేట రూరల్, మార్చి 1: రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మండల ప్రత్యేక అధికారులు, మండలాధికారులతో గ్రామోదయం, నవోదయం కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారుతల్లి కార్యక్రమంపై తల్లుల్లో అవగాహన కల్పించాలన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన తాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

టీడీపీ జనసేన శాంతి ర్యాలీ



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న టీడీపీ, జనసేన కార్యకర్తలు

చిలకలూరిపేట అర్బన్, మార్చి 1: మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యాయుడు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణుల ఆందోళన రెండోరోజు పెద్దఎత్తున కొనసాగింది. అక్రమ కేసులతో అరెస్టుచేసిన ప్రత్తిపాటి శరత్‌ను విడుదల చేసే వరకు విశ్రమించేది లేదని ఆందోళనలో పాల్గొన్న వారంతా ముక్తకంఠంతో నినదించారు. చిలకలూరిపేటలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు శాంతియుత నిరసన ప్రదర్శన నిర్వహించారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్, ఎన్‌టీఆర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ, శరత్ పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలంటూ డిమాండ్ చేశారు.

ప్రత్తిపాటి శరత్ అక్రమ అరెస్టు సైకో చర్య: కనపర్తి

చిలకలూరిపేట అర్బన్, మార్చి 1: ఓటమి భయంతోనే సీఎం జగన్‌రెడ్డి, సజ్జల సైకో చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావును రాజకీయంగా ఎదుర్కోలేకనే ఆయన కుమారుడు శరత్‌ను అక్రమంగా అరెస్టు చేశారని, తక్షణమే శరత్‌ను విడుదల చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శరత్‌ది అక్రమ అరెస్టు: అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి

చిలకలూరిపేట అర్బన్, మార్చి 1: చిలకలూరిపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గెలుపు ఖాయమైన నేపథ్యంలోనే జగన్ ప్రభుత్వం ఆయన కుమారుడిని అక్రమంగా అరెస్టు చేసి వేధింపులకు పాల్పడుతుందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి నివాసంలో ఆయనను కలసి గొట్టిపాటి వారి కుటుంబానికి సంఘీభావం ప్రకటించారు. ఆయనతో పాటు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు నల్లపాటి రాము, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ప్రత్తిపాటి నివాసానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ జగన్ నీతిమాలిన రాజకీయాలకు ఇది పరాకాష్ట అన్నారు.

రా... కదిలిరా సభను విజయవంతం చేయాలి: జీవీ

నరసరావుపేట టౌన్, మార్చి 1: దాచేపల్లిలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగే రా... కదలిరా బహిరంగ సభను విజయవంతం చేయాలని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పల్నాడు జిల్లా టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లక్షలాదిగా తరలిరావాలన్నారు.

వీ అప్పాపురంలో గ్రామోదయం

నూజెండ్ల, మార్చి 1: మండలంలోని వీ అప్పాపురం గ్రామంలో గ్రామోదయం కార్యక్రమం జరిగింది. శుక్రవారం ట్రైనీ కలెక్టర్ కేఆర్ కల్పశ్రీ, మండల స్పెషల్ అధికారి, వినుకొండ ఏడీఏ రవిబాబులు గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అందుతున్న సంక్షేమ పథకాలు, విద్యా, వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

రొంపిచర్ల, మార్చి 1: మండలంలోని రెడ్డిపాలెంలోని ఆదర్శ పాఠశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి పరీక్షలు నిర్వహించటం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ రవినాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ప్రతిభ, రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ఎంపిక జరుగుతుందన్నారు. వివరాలకు పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.